పల్లె, పట్టణాల్లో సంక్రాంతి కళ

సంక్రాంతి పండుగ అంటేనే వీధుల్లో, మైదానాల్లో చిన్నారుల మొదలు పెద్దల వరకు పతంగులు ఎగుర వేసే ఆటలో నిమగ్నమవుతారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో పలు రకాల పతంగుల అమ్మకాలు జోరందుకున్నాయి. అదేవిధంగా మార్కెట్‌లో రంగురంగుల ముగ్గులు, దుస్తుల కొనుగోళ్లు, వివిధ రకాల వస్తువులు, పిండి వంటల కోసం కిరాణా షాపుల వద్ద సందడి నెలకొంది. సంక్రాంతి సెలవులు రావడంతో వివిధ ప్రాంతాల్లో ఉన్నవారు బంధువులు, కుటుంబ సభ్యులు సొంతూళ్లకు చేరుకున్నారు. పల్లె, పట్టణాల్లో పండుగ సందడి నెలకొంది.

- రంగులు, దుస్తుల కొనుగోళ్ల హడావుడి
- మార్కెట్‌లో విభిన్న రకాల పతంగుల అమ్మకాలు
- సెలవులు రావడంతో యువత ఉత్సాహం


పాల్వంచ: పంతగుల షాపు వద్ద సందడి

పాల్వంచ/పాల్వంచరూరల్: చిన్నా, పెద్దా తేడా లేకుండా పతంగుల ఆట ఆడుతుంటారు. ఈక్రమంగా గతంతో పోలిస్తే ప్రస్తుతం మార్కెట్‌లో విభిన్న రకాల పతంగులు అందుబాటులోకి రావడం విశేషం. కలర్ ఫుల్‌గా వివిధ డిజైన్లతో ఆకట్టుకుంటున్నాయి. మోటు పతులు, డోరోమెన్, ఫ్రి ఫైర్, దూలన్, ఫ్యాన్సీ ఐటమ్, జాలర్, ఫిష్ కట్, నామాందర్, బోలేదర్, రెండు గన్నులు, ఆర్టిఫిషయల్, డెకరేషన్, బెంటాం, తోక పతంగులు, లైటింగ్ పతంగులు, బట్ట, జరీ, బటర్‌ఫ్లై వంటి అనేక రకాల పతంగులు డిజైన్‌కు తగ్గట్టుగా రూ.5 మొదలు రూ.300, రూ.400 వరకు, అంతేగాక దారం రీల్స్, చెరకలు అమ్ముతున్నారు.

పండుగవేళ పెరిగిన ధరలు..

సంక్రాంతి వస్తుందంటేనే నాలుగైదు రోజుల ముందు నుంచే ప్రతీ ఇంటా పిండివంటల ఘుమఘుమలు ఉంటాయి. ప్రతీ ఇంటా సకినాలు, అరిసెలు, మురుకులు, లడ్డూలు, చెక్క గారెలు, గవ్వలు తదితర తీపి, కారం పిండి వంటలను తయారు చేస్తారు. కానీ పెరిగిన నూనె, పప్పుదినుసుల ధరల కారణంగా పిండివంటలపై ప్రభావం చూపడంతో చాలామంది పండుగ ఖర్చును తగ్గించారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలపై పెరిగిన ధరల ప్రభావం పడింది.

గతేడాది సంక్రాంతి ముందు కేజీ నూనె రూ.130 ఉంటే ప్రస్తుతం రూ.145 – 150కి అమ్ముతున్నారు. బెల్లం కేజీ గతేడాది రూ.50 ఉంటే ప్రస్తుతం రూ.60 – 100 విక్రయిస్తున్నారు. కందిపప్పు గతేడాది రూ.130 ఉంటే ప్రస్తుతం రూ.160కి పెరిగింది. ఇలా ప్రతి వస్తువు ధర పెరిగింది. పెరిగిన ధరలతో పిండి మిల్లుల వద్ద కూడా అంతగా గిరాకీ లేదని గత సంక్రాంతికి రేయింబవళ్లు మిల్లు నడిపించామని నిర్వాహకులు తెలిపారు.

పిండివంటల తయారీలో మహిళలు బిజీ..

సంక్రాంతికి పండివంటలు అంటేనే సకినాలు, అరిసలే స్పెషల్. పండుగ సందర్భంగా వీటి తయారీకి మహిళలు శ్రమిస్తారు. బెల్లంతో అరిసెలు, పాంగళి వంటి పిండివంటలు తయారు చేస్తారు. బెల్లంతోపాటు పిండి పదార్థాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ప్రధానంగా సకినాలు బియ్యం పిండి, నువ్వులు, వాము, ఉప్పు కలిపి చేస్తారు. అరిసెల తయారీకి బెల్లం పానకం అందులో నువ్వులు, కొబ్బరిని కూడా కలిపి నూనెలో వేసి కాలుస్తారు. అలాగే గర్జలు, గవ్వలు వంటి నోరూరే పిండి వంటకాలను కూడా ఈ పండుగకు అత్యంత ఇష్టంగా ప్రతి ఇంట్లో తయారు చేస్తారు.


పాల్వంచరూరల్: పిండివంటలు చేస్తున్న మహిళలు


పాల్వంచ: గాలిపటం షాపులో దారం రీల్స్


రంగులు కొనుగోలు చేస్తున్న దృశ్యం

పతంగులు ఎగురవేస్తాం..



సంక్రాంతి సెలవులు కావడంతో పతంగులు కొనుక్కుని, స్నేహితులతో కలిసి సంక్రాంతి పండుగను ఆస్వాదిస్తాం. వివిధ రకాల ఆటలతో పాటు గాలిపటాలు ఎగురవేయడం ఎంతో ఇష్టం.
– బ్రహ్మరెడ్డి, పాల్వంచ

అమ్మకాలు బాగున్నాయి..



సంక్రాంతి పండుగ నేపథ్యంలో వివిధ రకాల పంతుగులు అందుబాటులో ఉంచాం. రూ.10 నుంచి రూ.400 వరకు ధరల్లో ఉన్నాయి. పిల్లల నుంచి పెద్దల వరకు పతంగులను మూడు రోజులుగా బాగా కొంటున్నారు.
– ఖాసీం, పాల్వంచ

ధరలు తగ్గించాలి



సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకుంటాం. మూడు రోజుల ముందే పిండివంటకాలను చేస్తాం. కానీ పెరిగిన ధరల కారణంగా పిండివంటలు తయారు చేసుకోలేని పరిస్థితి ఉంది.
– ఆర్.రజని, పాల్వంచ

సరుకుల రేట్లు పెరిగాయి..



సంక్రాంతి పండుగ వస్తుందంటేనే నాలుగైదు రోజుల ముందుగా ఇంటిల్లిపాది మొత్తం ఒక్కదగ్గర కూర్చుని వివిధ రకాల పిండివంటకాలను తయారు చేసే పనిలో నిమగ్నమవుతాం. అయితే పెరిగిన మంచినూనె, పప్పుదినుసుల ధరల కారణంగా పిండివంటలు చేసుకోవడం తగ్గించాం.
– కమలాబాయి, పాల్వంచ

సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. చెప్పి వెళ్లండి..


కరుణాకర్, సీఐ, కొత్తగూడెం వన్‌టౌన్

కొత్తగూడెంటౌన్: సంక్రాంతి పండుగకు ఊరెళ్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కొత్తగూడెం వన్ టౌన్ సీఐ ఎం.కరుణాకర్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. పండుగకు ఊళ్లకు వెళ్తే ఇదే అదునుగా భావించి దొంగలు చోరీలకు పాల్పడతారన్నారు. పోలీసు స్టేషన్‌లో ఇంటి వివరాలు అందజేయాలని కోరారు.


మాట్లాడుతున్న ఎస్సై రవి

జూలూరుపాడు: సంక్రాంతి పండుగ సందర్భంగా ఊళ్లకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్‌లో తెలియజేయాలన్నారు. దీంతో వారి ఇళ్లపై పోలీస్ నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా ఇంట్లో బంగారం, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని చెప్పారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి కూడా ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలన్నారు. తాళం వేసినప్పుడు తాళం కనిపించకుండా డోర్ కర్టెన్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదని, తమతోపాటే తీసుకెళ్లాలని సూచించారు. దొంగతనాల నియంత్రణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, రాత్రివేళల్లో గస్తీని ముమ్మరం చేసినట్లు చెప్పారు. అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. పోలీసు శాఖ వారి సూచనలు పాటించి దొంగతనాలు నియంత్రణకు ప్రజలంతా సహకరించాలని కోరారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జూదం, కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బహిరంగంగా మద్యం సేవించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. సంక్రాంతి పర్వదినాన్ని ప్రజలంతా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు.

క్లుప్తంగా

దుప్పట్లు, దుస్తుల పంపిణీ


క్రాంతినగర్‌లోని గిరిజనులకు దుప్పట్లు, దుస్తులు అందజేస్తున్న దృశ్యం

కొత్తగూడెంరూరల్: లక్ష్మీదేవిపల్లి మండలం క్రాంతినగర్‌లోని హ్యాపీ టూ హెల్ప్ యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిరిజనులకు దుప్పట్లు, దుస్తులను ఆదివారం పంపిణీ చేశారు. కొన్నిరోజులుగా చలి తీవ్రత పెరగడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వారికి దుప్పట్లను జాఘవా చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గిరిజనులకు భవిష్యత్‌లో మరెన్నో కార్యక్రమాలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వినయ్, మనీష్, నవీన్, లెంటిల్, మానిష్, గంగా, లక్ష్మణ్ పాల్గొన్నారు..

శ్రమదానం


గుంతలు పూడ్చుతున్న దృశ్యం

ఇల్లెందు: సాజన్ హెల్పింగ్ హ్యాండ్స్ పేరుతో ముజాహిద్, ఖాదర్, నరిసింహారాజు, సాగర్, వీరస్వామి, పద్మ టీంగా ఏర్పడి తమకు సాధ్యమైన సమాజ సేవ పనులు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం పట్టణంలోని స్టేషన్ బస్తీ, తహసీల్దార్ కార్యాలయం ఏరియా రోడ్డు మీద గుంతలు పూడ్చివేశారు. తమ సొంత ఖర్చులతో సిమెంట్, కంకర, ఇసుక కొనుగోలు చేసి మిక్స్ చేసి గుంతలను పూడ్చివేశారు. ఈ సందర్భంగా సాజన్ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులను పలువురు అభినందించారు.

ఉచిత ఆన్‌లైన్‌ను సద్వినియోగం చేసుకోండి..


కొత్తగూడెంఅర్బన్: కుట్టుమిషన్ల కోసం ఉచిత ఆన్‌లైన్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ.యాకూబ్‌పాషా తెలిపారు. ఆదివారం కొత్తగూడెంలోని మైనారిటీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రైస్తవ మైనారిటీ మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పథకంలో భాగంగా రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న ఉచిత కుట్టు మిషన్లను పొందేందుకు క్రిస్టియన్ మహిళలు కొత్తగూడెంలోని పాత డిపో ఏరియాలో సూర్యోదయ స్కూల్ దగ్గర ఉన్న మైనారిటీ సంస్థ కార్యాలయంలో ఈ నెల 20 వరకు ఉచితంగా ఆన్‌లైన్ చేయడం జరుగుతుందన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేయాలి


మాట్లాడుతున్న పూర్ణచందర్‌రావు

పాల్వంచరూరల్: సీపీఐ నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు అన్నారు. మండల పరిధి జగన్నాథపురం గ్రామంలో ఆదివారం గ్రామశాఖ మహాసభ జరిగింది. మాట్లాడుతూ.. గ్రామపంచాయతీలో ప్రజలతో మమేకమై గ్రామంలో ఉన్న సమస్యలను అవగాహన చేసుకుని పరిష్కారం చేయాలన్నారు. ఈ సందర్భంగా గ్రామశాఖ నూతన కమిటీ కార్యదర్శిగా లావుడ్యా చందూలాల్, సహాయ కార్యదర్శిగా బాదావత్ కన్నాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మాలోతు సక్రు, మిట్యా, శ్రీను, మంగీలాల్, జ్యోతి, హచ్చి తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో విజయం..


విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న కామేష్

కొత్తగూడెంఅర్బన్: క్రికెట్ జట్టులో 11మంది సమష్టిగా ఆడినప్పుడే అవతలి జట్టును ఓడించి విజయం సాధిస్తామని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యర్రా కామేష్ అన్నారు. కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో గెట్ టు గెదర్ లెజెండ్స్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆదివారం సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన కామేష్ విజేత జట్టుకు ట్రోఫీ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దేవర్ల రాజేష్, లింగేశ్, పుష్పరాజ్, దుశాంత్, రాజా రమేష్, అనిల్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం కల్పించండి..


మాట్లాడుతున్న షేక్ అబ్దుల్ జలీల్

సింగరేణి(కొత్తగూడెం): జిల్లాలోని ఐఎన్‌టీయూసీ నాయకులకు, కార్యకర్తలకు ప్రభుత్వంచే నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం కల్పించాలని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ జలీల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం కొత్తగూడెంలోని కోల్ మైన్స్ లేబర్ యూనియన్ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి వర్కింగ్ కమిటీ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతీ కార్యకర్త కృషి మరువలేనిదన్నారు. అలాంటి వారికి నామినేటెడ్ పదవుల్లో సరైన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. సమాన పనికి సమానవేతనం అందించాలని, బీపీఎల్‌లో ఈనెల 31న జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ విజయానికి అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించి సమష్టి నిర్ణయం తీసుకోవటం, విశాఖ స్టీల్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న జాయింట్ యాక్షన్ కమిటీకి మద్దతు తెలపాలన్నారు. జిల్లాలో యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా తీర్మానం చేశామన్నారు. ఈ సమావేశానికి ముందుగా ఇటీవల మృతి చెందిన ప్రముఖులు రతన్‌టాటా, సీతారాం ఏచూరి, డాక్టర్ మన్మోహన్ సింగ్, జాకీర్ హుస్సేన్, శ్యాంబెనగల్, ఆర్‌డీ త్రిపాఠీ, ఈమని కృష్ణమూర్తి, రామోజీరావు, డి.శ్రీనివాస్, పోటు ప్రసాద్‌లకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ త్యాగరాజన్, ప్రధాన కార్యదర్శి గద్దం రమేష్, మజీద్, ఆల్బర్ట్, శివరంజని, షన్ను, కాలవ నాగభూషణం, బాలునాయక్, శనగొరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసంతో ఉండాలి

ఇల్లెందు: ప్రతీ వ్యక్తి ఆత్మవిశ్వాసంతో దేన్నయినా జయించవచ్చని స్వామి వివేకానంద చెప్పినట్లు వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు సీనియర్ నోటరీ న్యాయవాది దంతాల ఆనంద్ సూచించారు. ఆదివారం స్వామి వివేకానంద 126వ జయంతిని వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా యువతకు సందేశం ఇచ్చారు. గాయత్రీ పరివార్ యుగ్ నిర్మాణ్ సంస్థ జిల్లా ప్రముఖ్ సతీష్ ఖండేల్‌వాల్ మాట్లాడుతూ... యువత సన్మార్గంలో పయనించాలని, దేశభక్తి కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జక్కుల శంకర్, అప్పలరాజు, విశ్వనాథం, విశ్వేశ్వర రావు, రాజయ్య, దాస్యం సురేందర్‌బాబు, యాదగిరి, సుదర్శన్ కోరీ, మహేష్, రాములోనియా, సోమయ్య, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


పాల్వంచరూరల్: కిన్నెరసానిలో ఆదివారం స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిరంజీవి, కాశేశ్వరరావు, ఖాసీం, పాషా, రామకృష్ణ, శ్రీను వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


బీజేపీ ఆధ్వర్యంలో.. బీజేపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఒడ్డుగూడెంలోని వివేకానంద విగ్రహానికి జిల్లా కోకన్వీనర్ బుడగం రవికుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. నందు రాజు, ప్రతాప్‌నాయక్, కాలువ సుధాకర్, ప్రసాద్, పులుసు ధనలక్ష్మి, గిరిగౌడ్, రామారావు, శ్రీను, తిరుపతిరావు, సుధీర్ పాల్గొన్నారు.


పాల్వంచరూరల్: కిన్నెరసానిలో వివేకానంద విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

టేకులపల్లి: స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ధరావత్ బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం వేడుకలు నిర్వహించారు. వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వి.హథీరామ్ నాయక్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు తేజావత్ శంభు, అప్పారావు, సురేష్, నరేష్, సూర్య, బాల తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం


ఇల్లెందు: శుభోదయ స్కూల్ 2004 - 05 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు


పాల్వంచరూరల్: పాండురంగాపురం హైస్కూల్ 2012-2013 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు

ఇల్లెందు: కళాసీ బస్తీలోని శుభోదయ స్కూల్ 2004–05 పదో తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 20 ఏళ్ల తర్వాత ఆదివారం కలుసుకుని పాతజ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. రోజంతా ఆనందంతో గడిపారు. పూర్వ ఉపాధ్యాయులను సత్కరించారు. సహపంక్తి భోజనాలు చేశారు.

పాల్వంచరూరల్: పాండురంగాపురం హైస్కూల్‌లో 2012–2013లో పదో తరగతి చదువుకన్న విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఆదివారం హైస్కూల్ కలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. వైద్యులు గంగిరెడ్డి యుగంధర్‌రెడ్డి, పూర్వ ఉపాధ్యాయులు హెచ్‌ఎం సరస్వతి, వీరభద్రం, సైదులు, రాంబాబు, నాగరాజు, వనజరాణి, మధువాణిలను శాలువలతో ఘనంగా సత్కరించారు.

ఆలయ కమిటీ ఎన్నిక

పాల్వంచరూరల్: లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులను ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాంపల్లి వేణుగోపాలాచారి, ప్రధాన కార్యదర్శి మోత్కూరి రవీంద్రచారి, కోశాధికారి జుజ్జూరి ప్రభాకరచారిలను ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

వచ్చే నెలలో పట్టాలు ఇప్పిస్తాం..


మాట్లాడుతున్న చిన్ని

కొత్తగూడెంరూరల్: కొత్తగూడెంలో 76 జీఓ ద్వారా పట్టాల పంపిణీకి కృషి చేస్తానని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారని కాంగ్రెస్ నాయకుడు కోనేరు చిన్ని తెలిపారు. పట్టణంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ.. శనివారం జిల్లాకు వచ్చిన మంత్రిని కలిసి పట్టణంలో క్రమబద్ధీకరణ పట్టాల జారీలో ఆన్‌లైన్ ఇక్కట్లను వివరించగా వచ్చే నెలలో పట్టాలు ఇచ్చే ప్రకియ ప్రారంభిస్తామని తెలిపారన్నారు. నాయకులు రావి రాంబాబు, గుగులోతు కృష్ణ, కొల్లు పద్మ, భద్రమ్మ , జోగి రమాదేవి, భూగుల రవిగౌడ్, మహేష్, ఐక్య సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

క్యాలెండర్లు ఆవిష్కరణ

టేకులపల్లి: 2025 సంవత్సరం గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్లను ఆదివారం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆవిష్కరించారు. ఈ మేరకు సంఘం నాయకులు కోయగూడెంలోని నివాసంలో ఎమ్మెల్యేని కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాదావత్ శ్రీను, జాటోత్ వీరన్న, జర్పుల దేవసింగ్, శ్రీను, ఎం.రమేష్, బి.వీరన్న, హీరాలాల్, నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలి...

కొత్తగూడెంఅర్బన్: సంక్రాంతి సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ భవిష్యత్ తరాలకు అందించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని వార్డు కౌన్సిలర్ రుక్మాంగధర్ బండారి అన్నారు. పండుగ వేడుకలో భాగంగా హరిదాసు ఇంటింటికి తిరిగే సంప్రదాయం కనుమరుగు అవుతున్న నేపథ్యంలో ఆదివారం తన ఇంటికి వచ్చిన హరిదాసుకి అక్షయపాత్రలో బియ్యం పోసి గౌరవించినట్లు తెలిపారు. హరిదాసు చేతిలో వీణ, తలపై అక్షయపాత్ర, నుదుట తిలకం, చేతులో చిడతలు, మెడలో పూలదండ, కాళ్లకి గజ్జలు కట్టుకొని హరిదాసు కీర్తనలు పాడుతూ ఊరూరు, ప్రతీ ఇంటికి తిరిగే సంప్రదాయం కొనసాగేందుకు అందరూ సహకరించాలన్నారు. సంక్రాంతికి గంగిరెద్దులు, హరిదాసుల ప్రత్యేకత తెలిసి విధంగా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరముందన్నారు.

శాశ్వత మార్కెట్ ఏర్పాటు చేయాలి


ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న ట్రేడర్లు

జూలూరుపాడు: స్థానిక పత్తి సబ్ మార్కెట్ యార్డును శాశ్వత మార్కెట్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు లైసెన్స్ ట్రేడర్లు ఆదివారం జూలూరుపాడులో వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే వైరా వెళ్తే జూలూరుపాడులో ఆయన ఆగారు. ఈ సందర్భంగా ట్రేడర్లు మాట్లాడుతూ... స్థానిక పత్తి సబ్ మార్కెట్ యార్డులో పదేళ్లుగా రైతుల నుంచి పత్తి కొనుగోలు చేస్తున్నామని, శాశ్వత మార్కెట్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వం శాశ్వత మార్కెట్ కోసం 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించిందన్నారు. ఇటీవల కొందరు వ్యక్తులు సబ్ మార్కెట్ యార్డుకు వచ్చి పెసా యాక్టు ప్రకారం పత్తి కొనుగోలు చేయరాదని, ప్రైవేట్ స్థలంలో నిర్వహిస్తున్న సబ్ మార్కెట్ యార్డుకు విద్యుత్ సౌకర్యం ఎలా కల్పించారంటూ విద్యుత్‌శాఖ అధికారులను ప్రశ్నించారని వివరించారు. దీంతో విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని పది రోజులు గడువు ఇచ్చినట్లు చెప్పారని, శాశ్వత మార్కెట్ లేకపోవడంతో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నట్లు వాపోయారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మారుమూల గ్రామాల నుంచే కాకుండా అంతరాష్ట్రాలకు చెందిన రైతులు పత్తి తీసుకొచ్చి ఇక్కడి సబ్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నట్లు తెలిపారు. రైతులు, హమాలీల అవసరాల దృష్ట్యా ప్రస్తుత సబ్ మార్కెట్‌ను శాశ్వత మార్కెట్‌గా మార్చేందుకు కృషి చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ... శాశ్వత మార్కెట్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గిరిజనులు, గిరిజనేతరులు కలిసి జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. విద్యుత్‌శాఖ ఏఈకు ఎమ్మెల్యే ఫోన్ చేసి సబ్ మార్కెట్ యార్డుకు విద్యుత్ సరఫరా కొనసాగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్, దుద్దుకూరి మధుసూదన్‌రావు, వేల్పుల నరసింహారావు, ట్రేడర్లు ఎస్కే అన్వర్, తొండెపు నవీన్, పెండ్యాల రామనరసింహారావు, డి.రమేష్, హమాలీలు పాల్గొన్నారు.

ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు


సింగరేణి(కొత్తగూడెం): కేక్ కట్ చేస్తున్న రజాక్

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా రామవరంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏరియా ఉపాధ్యక్షుగు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో హరిసింగ్, ఎస్‌కే హుస్సేన్, సత్యరాజ్, లాల్ మహ్మద్, లక్ష్మీనారాయణ, పెంటారెడ్డి శ్రీను, అయూబ్, రవీందర్, కొమరయ్య, కే.కళ్యాణ్ తదితరులు పాల్గొ న్నారు.

పాల్వంచ: వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పైడిపల్లి మహేశ్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, సాధం రామకృష్ణ, తుమ్మల శివారెడ్డి, చింతా నాగరాజు, కాపా శ్రీనివాసరావు, శాంతి వర్ధన్, అశోక్, రాము, పులి సత్యనారాయణ, వాసుమల్ల సుందర్‌రావు, షఫీ, జాలే కరుణాకర్‌రెడ్డి, సందు ప్రభాకర్, బండి నాగరాజు, సాంబయ్య, ఉపేందర్, లింగయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు


టేకులపల్లి: గ్రావిటీ స్కూల్‌లో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు, మహిళలు


పాల్వంచరూరల్: విజేతలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

టేకులపల్లి: సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని బీఎస్ఎన్ఎల్ డివిజనల్ ఇంజనీర్ బానోతు సక్రు నాయక్, గాయత్రి పరివార్ జిల్లా సమన్వయ కర్త సతీష్ ఖండేల్‌వాల్ అన్నారు. టేకులపల్లిలోని గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ ఆధ్వర్యంలో ఆదివారం పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బోడ పూన్యానాయక్, ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి బ్రహ్మాచారి, శ్రీనివాస్, బోడ సరిత, గుడిపూడి మోహన్‌రావు, గుడిపూడి సత్యనారాయణ, చిక్కా వెంకటేశ్వర్లు, మౌలానా, సీతమ్మ, బి.సుమ, మేకల సునీత, టి.సంధ్య, పంతులు, కృష్ణ, దేవ్‌సింగ్, గంగ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచరూరల్: సోములగూడెం గ్రామంలో ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు నాయకులు బాలినేని నాగేశ్వరరావు బహుమతులను ప్రదానం చేశారు.